
దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

# దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు

పాపన్నపేట, సెప్టెంబర్ 15: పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గామాత సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొన్నది. ఏడుపాయల్లోని వనదుర్గామాతను ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనతో ప్రత్యేక పూజలు చేయించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడుపాయల్లో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ బందోబస్తు చర్యలు చేపట్టారు.


దుర్గామాతను దర్శించుకుంటున్న భక్తులు


# చాముండేశ్వరి ఆలయంలో భక్తుల రద్దీ



చిలిపిచెడ్, సెప్టెంబర్ 15: మండలంలోని చిట్కుల్‌లో చాముండేశ్వరి ఆలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సమీపంలోని మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి కుంకుమార్చనలు, ఒడిబియ్యం సమర్పించారు. ఆలయ ప్రధాన పూజారి ప్రభాకరశర్మ అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

# ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటాం

**బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**


బీఆర్‌ఎస్ పార్టీ బీమా చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్‌రూరల్, సెప్టెంబర్ 15: ప్రతి కార్యకర్తకూ బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. మెదక్ మండలం రాజ్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, హవేళీఘనపూర్ మం డల శమ్నాపూర్ గ్రామానికి చెందిన మార్గం సిద్దిరాములు ఇటీవల పిడుగు పడి మృతి చెందారు. ఈ ఇద్దరికీ బీఆర్‌ఎస్ పార్టీ మెంబర్‌షిప్పులు ఉన్నాయి. దీంతో వారికి ఇన్సూరెన్స్ చేయించారు. నామినీ అయిన సిద్దిరాములు భార్య మార్గం రాధమ్మ, చెట్టబోయిన సిద్దిరాములు భార్య బాలమణి ఈ ఇద్దరికి రూ.2 లక్షల చొప్పున రూ.4లక్షల బీఆర్‌ఎస్ పార్టీ బీమా చెక్కులను వారి ఇంటికి వెళ్లి ఆదివారం మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సురెన్స్ చెక్కు కొండంత భరోసానిస్తుందన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ బీఆర్‌ఎస్ అని అన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి జరిగిందని, ప్రస్తుతం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్యారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, హవేళీఘనపూర్ మండల పార్టీ అధ్యక్షురాలు సిహెా, శ్రీనివాస్‌రెడ్డి, శమ్నాపూర్, మాజీ సర్పంచ్ లింగం,నాయకులు, కిషన్‌గౌడ్, ఎలక్షన్‌రెడ్డి, నవీన్, రాములు, జహంగీర్, రాంరెడ్డి, గ్రామస్తులు వెంకటేశ్, స్వామి, యాదగిరి, రాంబాబు, జనార్దన్ పాల్గొన్నారు.

# మహమ్మద్ రియాజుద్దీన్‌కు సేవారత్న అవార్డు



మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 15: మెదక్‌కు చెందిన ఉర్దూ పత్రిక జర్నలిస్టు మహమ్మద్ రియాజుద్దీన్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్ ఫిస్తా హౌస్‌లో జరిగిన కార్యాక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ప్రతినిధి రాజేందర్‌సింగ్ అవార్డును అందజేశారు. రియాజుద్దీన్‌కు అవార్డు రావడంపై మెదక్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నరేశ్, ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు కామాటి కృష్ణ, ఉర్దూ జర్నలిస్టులు ఇంతియాజుద్దీన్, యూసూఫ్ అలీ, సబ్దర్‌అలీ అభినందించారు.

# ఉత్తమ్‌కుమార్ కమిటీతో మాలలకు అన్యాయం


సమావేశంలో మాట్లాడుతున్న మాల మహానాడు సభ్యుడు శ్రీరాములు

నిజాంపేట, సెప్టెంబర్ 15:మంత్రి ఉత్తమ్‌కుమార్ కమిటీతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే రద్దు చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు ర్యాకం శ్రీరాములు డిమాండ్ చేశారు. నిజాంపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీల అభిప్రాయ సేకరణ జరుగకుండా వర్గీకరణ పేరుతో కమిటీ వేయడం సరికాదన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉత్తమ్ కుమార్ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల అధ్యక్షుడు చంద్రయ్య, దుబాషి సంజీవ్, రాగుల బాబు, వినోద్, ఎల్లం, ప్రశాంత్ ఉన్నారు.

# మైసమ్మకు మొక్కులు చెల్లింపు

నిజాంపేట,సెప్టెంబర్15: మండలంలోని నందిగామ సాయిచెరువు కట్ట వద్ద ఆదివారం గ్రామస్తులందరూ మైసమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సంగుస్వామి, ఆకుల బాలయ్య, ఎంపీటీసీ దాసు, గ్రామస్తులు ప్రభాకర్, రాజం, ప్రభాకర్‌రెడ్డి, దుర్గయ్య, తిరుమలయ్య, బుచ్చయ్య, రమేశ్ తదితరులు ఉన్నారు.


మెదక్ మున్సిపాలిటీ: పంచముఖి గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి


చేగుంటలోని సీతారామ కలానీలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద సిద్ధి,బుద్ధి విఘ్నేశ్వరుడి కళ్యాణంలో పాల్గొన్న మహిళ భక్తులు


నిజాంపేట మల్కచెరువులోకి నిమజ్జనం కోసం చిన్నారులు తరలించిన వినాయక విగ్రహం

# వెళ్లిరా.. మళ్లిరా గణేశా

**నవరాత్రులు పూర్తవడంతో నిర్వాహకులు వినాయక విగ్రహాలను గంగమ్మ ఒడికి చేర్చుతున్నారు.** తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాథులకు మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం శోభాయాత్ర నిర్వహించారు. అంతకు ముందు వినాయక మండపాల వద్ద అన్నదానాలు చేశారు. అనంతరం స్థానిక చెరువులు, కుంటలు, నదుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. శోభాయాత్రలో భక్తులకు పులిహోరా, మిఠాయిలు పంచిపెట్టారు. మరికొన్న ప్రాంతాల్లో గణేశుడి లడ్డూను వేలం వేశారు. మెదక్ పట్టణంలోని పలు వినాయక మండపాల్లోని గణపతి విగ్రహాలను బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. - మెదక్ మున్సిపాలిటీ/ రామాయంపేట/ నిజాంపేట/ చిలిపిచెడ్/ పెద్దశంకరంపేట/ చేగుంట/ చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 15


రామాయంపేట పట్టణంలోని కేసీఆర్ కాలనీలో బుజ్జి వినాయకుని చెరువులో నిమజ్జనం చేస్తున్న భక్తుడు


చిన్నశంకరంపేట మండలంలోని వినాయకుడిని ఊరేగింపుగా తీసుకొచ్చి చెరువులో నిమజ్జనం చేస్తున్న యువకులు


చిలిపిచెడ్: సోమక్కపేటలో వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న యువకులు


చిన్నశంకరంపేట: అంబాజిపేటలోని గణపతిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు


చిలిపిచెడ్: చండూర్‌లోని హనుమాన్ ఆలయం దగ్గర వినాయక మండపం వద్ద అన్నదానం చేస్తున్న నిర్వాహకులు


రామాయంపేట: దత్తాత్రేయ ఆలయంలో వినాయకుడి చిత్రపటాన్ని అందజేస్తున్న భక్తులు


పెద్దశంకరంపేట మండలంలోని తిరుమలాపూర్‌లో కుంకుమార్చలు చేస్తున్న మహిళలు

# అమాయకత్వమే అదునుగా మోసం

- రియల్ ఎస్టేట్ మాఫియాపై కఠిన చర్యలు
- ఇంటి, వ్యవసాయ స్థలం కొంటే జాగ్రత్తలు తీసుకోవాలి
- ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 15: ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొందరు రియల్ ఎస్టేట్ పేరిట మోసాలకు పాల్పడుతున్నారని, పేద మధ్య తరగతి వర్గాలు ప్లాట్లు కొని ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. ఫేస్‌బుక్‌లో చూసిన పోస్టుకు స్పందించి హైదరాబాద్ కూకట్‌పల్లి నుంచి పెద్దశంకరంపేటకు ఆడం జ్యోతి భూమి కొనేందుకు వచ్చిందని, ఉత్తులూరు గ్రామంలోని మెయిన్ రోడ్డు భూమి చూపించి ఎక్కువ డబ్బులు తీసుకుని మోసం చేసి, రోడ్డుకు దూరంగా ఉన్న వ్యవసాయానికి పనికిరాని నిజాంసాగర్ బ్యాక్ వాటర్‌లో మునిగిన భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని తెలిపారు. రోడ్డు బిట్టు అని చెప్పి రూ.31.40 లక్షలకు మాట్లాడుకుని పెద్దశంకరంపేట తహసీల్దార్ కార్యాలయంలో డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ తర్వాత భూమి దగ్గరకు వెళ్లేసరికి మోసపోయిన విషయం తెలిసిందన్నారు. పెద్దశంకరంపేట పోలీసులు రియల్ ఎస్టేట్ మాఫియా నిందితులను అరెస్ట్ చేసి మెదక్ జిల్లా కోర్టులో హాజరు పరిచారన్నారు. నిందితులైన చవాన్‌సాగర్, జంగం శ్రీనివాస్‌లకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించిందన్నారు. ఈ కేసులో ఏడుగురిపై కేసులు నమోదు చేయగా ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, మిగతా ఐదుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. మిగితా వారిని త్వరలో పట్టుకుని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఎవరైనా ఇంటి, భూమి స్థలాలు కోనేముందు తగు జాగ్రత్తలు, స్థలానికి సంబంధించిన ధ్రువపత్రాలు సరిచూసుకోవాల ఎస్పీ సూచించారు.

## కౌన్సిలర్ మాతృమూర్తి మృతి


గంగమ్మ (ఫైల్)

మున్సిపాలిటీ, సెప్టెంబర్ 15: బీఆర్‌ఎస్ పట్టణ కన్వీనర్, మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు మాతృమూర్తి గంగమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. గంగమ్మ మృతి పట్ల మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు సంతాపం వ్యక్తంచేశారు.

# నేడు ప్రజావాణి రద్దు

మెదక్ సెప్టెంబర్15 (నమస్తే తెలంగాణ): నేడు సోమవారం మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సెలవు దినం సందర్భంగా ప్రజావాణి కొనసాగడం లేదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

**ప్రజాపాలన దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి**

ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరాం పతాక ఆవిష్కరణ చేయనున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ఈ నెల 17న సమీకృత కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవానికి కె.కేశవరావు పర్యటన రద్దు అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సందేశం ఉంటుందన్నారు.


కాల్వల ద్వారా ఉధృతంగా వెళ్తున్న వర్షపు నీరు

# నిండుకుండల్లా చెరువులు, కుంటలు

- పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు
- చెరువుల వద్ద చేపలుపడుతూ, సెల్ఫీలు దిగుతున్న గ్రామీణ ప్రాంత వాసులు

రామాయంపేట, సెప్టెంబర్ 15: పది రోజులు వరుసగా వర్షాలు కురవడంతో రామాయంపేట, నిజాంపేట, నార్సింగి తదితర మండలాలో ఉన్న చెరువులు అన్ని జలమయమయ్యాయి.పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసన వర్షాలకు రామాయంపేట, నిజాంపేట, నార్సింగి మండలాలలోని చెరువులకు జలకళ సంతరించుకుంది. దీంతో గ్రామీణ ప్రాంత వాసులు చెరువుల వద్దకు చేరుకుని సెల్ఫీలు దిగుతున్నారు.చెరువు మత్తడిలపై నిలబడి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిదంగా ఇప్పటికే ఒక్కో చెరువు నిండుతూ, వాటి ద్వారా ఇతర చెరువులకు కాలువల ద్వారా పెద్ద ఎత్తున చెరువులు నిండుకుంటున్నాయి.వరుసగా కురుస్తున్న వర్షాలకు మూడు మండలాలలోని చెరువులన్నీ నిండుముఖం పట్టాయి. దాదాపు మత్తడి మట్టం తగ్గిన చెరువులన్నీ మళ్లీ మత్తడి వద్దకు వరదలతో నీరు చేరుకున్నాయి.దీంతో గ్రామాలలో ఉన్న వారు చెరువుల వద్దకు చేరుకుని మత్తడి వీక్షిస్తున్నారు. కొంతమంది గ్రామస్తులు చెరువుల వద్ద సెల్ఫీలు దిగడంతో బాటు చేపలను పడుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


నిండు కుండాలా మారిన చెరువులో చేపలు పడుతున్న గ్రామస్తులు, పక్కల సెల్ఫీలు దిగుతున్న సందర్శకులు

# పొదల మాటున దాగిన ప్రమాదం

**కలుపు మొక్కలు తొలిగించాలంటూ స్థానికుల వినతి**


నస్కల్‌లో రక్షణ కంచె లేకుండా పొదల చాటున ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు

నిజాంపేట, సెప్టెంబర్ 15: మండలంలోని నస్కల్‌లో రైతువేదికకు అనుకుని ఉన్న ముస్లింల వసతి గృహాల వద్ద చెట్ల పొదల చాటున రక్షణగా కంచెలేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనమిస్తున్నాయి. స్థానికులకు భయం పుట్టిస్తున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచె లేక పోగా కలుపు, తీగజాతి మొక్కలు విచ్చలవిడిగా పెరిగి విద్యుత్ స్తంభాలతో పాటు విద్యుత్ తీగలకు అల్లుకున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక భయం భయంగా జీవనం కొనసాగిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయించి, కలుపు మొక్క లు తొలిగించాలని గ్రామస్తులు శ్రీనివాస్, మహమ్మద్ అబ్దుల్, షానమాద్, ఇస్తాఫీల్, సయ్యద్ విద్యుత్ అధికారులు కోరారు.

## బాధిత చిన్నారులకు ఆర్థిక సాయం




నిజాంపేట, సెప్టెంబర్ 15: నిజాంపేటలో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత చిన్నారులకు దాతలు తమ వంతుగా ఆర్థిక సహకారం అందిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం నిజాంపేటకు చెందిన డాక్టర్ వీర్ల శ్రీనివాస్ బాధిత సుప్రియ, సుమశ్రీలను పరామర్శించి రూ.5 వేలు అందజేశారు.

# కంపు కొడుతున్న కేజీవీబీ

- దుర్వాసనతో అవస్థలు పడుతున్న విద్యార్థులు
- పట్టించుకోని పాఠశాల ప్రత్యేకాధికారి


కుళ్ళిపోయిన టమాటలు, అన్నం బయట పోసిన సిబ్బంది

చిలిపిచెడ్, సెప్టెంబర్ 15: మండలంలోని కేజీవీబీలో కుళ్లిన కూరగాయలు, పిచ్చిమొక్కలు, వ్యర్థాలు పడేయడంతో దుర్వాసన వెదజల్లి కంపుకొడుతున్నది. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు కూడా చూసీ చూడనట్లుగా వ్యవహిస్తున్నారు. రోజూ ఉదయం వేడి నీళ్లు రాక చల్లనీటితో స్నానాలు చేస్తున్నారు. ఇప్పటికైనపై అధికారలు పట్టించుకొన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.


పాఠశాలలో పిచ్చిమొక్కలు


కేజీవీబీ పాఠశాల ఆవరణలో కుళ్లిపోయిన అన్నం, మక్క కంకులు